ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 5-2-2026 | పేజీలు: 16



## ఆదిలాబాద్‌ను ఆదర్శ పట్టణం గా తీర్చిదిద్దుతాం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నిక ల ప్రచారాన్ని దుర్గానగర్ నుం డి ప్రారంభించినట్లు ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తె లిపారు. ఈ సందర్భంగా దుర్గా నగర్‌లోని దుర్గామాత ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఆదిలాబాద్ ప్రజలం తా సుఖశాంతులతో, అభివృ ద్ధి బాటలో ముందుకు సాగాల ని దేవిని ప్రార్థించి నట్లు చెప్పా రు. ఆదిలాబాద్ పట్టణాన్ని తె లంగాణ రాష్ట్రంలోనే ఒక ఆద ర్శ పట్టణంగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే అభి వృద్ధి దిశగా కీలక అడుగులు ప్రారంభమయ్యాయని తెలిపా రు. ఇటీవల ఆదిలాబాద్‌కు ఎ యిర్‌పోర్ట్ మంజూరు కాగా, దా నికి సంబంధించిన మాస్టర్ ప్లా న్‌కూ ఆమోదం లభించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ స హకారంతో సుమారు ₹690 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకు వచ్చి పట్టణ అభివృద్ధికి విని యోగిస్తున్నామని తెలిపారు. అలాగే అమృత్ పథకం కింద ₹320 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని చెప్పారు.



# మహిళా పోలీసు సిబ్బందికి ప్ర త్యేక విశ్రాంతి గది ప్రారంభం

**జిల్లాలో మహిళల భద్రతకు,ర క్షణకు మొదటి ప్రాధాన్యత**

**రిబ్బన్ కట్ చేసి నూతన గదిని ప్రారంభించిన మహిళా కాని స్టే బుల్**

**రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలని సూచన**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



జిల్లాలో మహిళల భద్రత, రక్ష ణ చర్యలు పటిష్టంగా నిర్వహి స్తున్నట్లు, జిల్లా పోలీసు యం త్రాంగం మహిళల రక్షణకు మొ దటి ప్రాధాన్యతను కేటాయి స్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. బుధ వారం ఇచ్చోడ పోలీస్ స్టే షన్ లో మహిళా పోలీసు సి బ్బంది నిత్యవసర పనుల ని మిత్తం ప్రత్యేకంగా నూతన గది ని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వే ద మంత్రోచరణల నడుమ ప్ర త్యేకంగా మహిళా కానిస్టేబుల్ చే రిబ్బన్ కట్ చేపించి నూత న గదిని ప్రారంభించారు. అదే విధంగా సిబ్బంది విశ్రాంతికి పురుషులకై ప్రత్యేకంగా మరొక విశ్రాంతి గదిని సైతం జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన ఐపిఎస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు క లిసి ప్రారంభించారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అం దుబాటులో ఉంటూ రక్షణ చ ర్యలను చేపడుతున్నట్టు తెలి పారు. మహిళలు, చిన్నారుల భద్రత కై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్క ప్రారంభించి చి న్నారులకు మరింత దగ్గర అ యిందని, మహిళల పట్ల జరు గు నేరాలపై పాఠశాలలు, కళా శాలలు గ్రామ గ్రామాల మహిళ లకు అవగాహన సదస్సులు ని ర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు. అ దేవిధంగా ఇచ్చోడ పోలీస్ స్టే షన్ ను పరిశీలించి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు చే యాలని, ఎలాంటి పెండెన్సీలే కుండా బాధితుల సమస్యల ప ట్ల బాధ్యతయుతంగా వ్యవహ రిస్తూ సిబ్బందిని కేటాయించి, సమస్యల పరిష్కరించాలని తె లిపారు. పెండింగ్లో ఉన్న కేసు లు దర్యాప్తును పూర్తి చేసి కోర్టు లలో చార్జిషీట్ దాఖలు చేయా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ ఇచ్చోడ, సీఐ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడ, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి)**

## కాంగ్రెస్ తోనే పట్టణాలు అభి వృద్ధి

అభివృద్ధి ని చూసి ఓటు వే యండి

కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని గత రెండేళ్లలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మద్దతు దారుకులను గెలిపిం చాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధ వారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 42 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వాతి మంగేష్ కి మద్దతుగా గడప గడప కు కాం గ్రెస్ పార్టీ ప్రచారంలో ఆయన పాల్గొని చేతి గుర్తుకు ఓటు వే సి గెలిపించాల్సిందిగా తెలంగా ణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్తించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ ప రిధిలో అభివృద్ధి కార్యక్రమా లకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల ను మంజూరు చేయడం జరు గుతోందన్నారు.

## గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**పారిశుద్ధ్య..శుభ్రత పనులు! పేరుకుపోయిన చెత్త తొలగింపు**

**ప్రజలకు ఊరట దుర్వాసనకు చెక్**

**పంచాయతీ గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు**

**గ్రామ పరిశుభ్రత దిశగా కీలక అడుగు**

**పంచాయతీ కార్యదర్శి ఆదేశాలతో శుభ్రత పనులు-సర్పంచ్ పర్యవేక్షణ**

5లో



## దేశ భవిష్యత్తుపై కీలక ప్రశ్నలు  కేంద్ర ప్రభుత్వంపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర విమర్శలు

మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి ): నేడు దేశం ముందుకు ఒక అత్యంత కీలకమైన ప్రశ్న సూటిగా నిలుస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. నరేంద్ర మోదీ భారతదేశాన్ని ఢిల్లీ నుంచి నడిపిస్తున్నారా? లేక వాషింగ్టన్ డీసీ నుంచి ట్రంప్ నడిపిస్తున్నారా? అనే సందేహం ప్రజల మనసుల్లో స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇది సాధారణ రాజకీయ అంశం కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన విషయ మని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు భయంతో, విదేశీ ఒత్తిళ్లకు లొంగిపోయినట్టు పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడుగుతున్న ప్రశ్నలు దేశం ముందు ఉన్న నిజాలను బయటపెడుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు కొనసాగిన ద్వంద్వ వైఖరిని తొలగించి, కేంద్ర ప్రభుత్వ వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువచ్చారని అన్నారు. మోదీ ఎక్స్‌పోజ్ అయ్యారని, నిజం ఇప్పుడు దేశ ప్రజల ముందుకు వచ్చేసిందని తెలిపారు. ఈ నిర్ణయాల భారం నేరుగా భారతదేశ ప్రజలపై పడుతోందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ హెచ్చరించారు. ప్రస్తుతం భారత్ దిగుమతి చేసుకుంటున్న రష్యన్ ఆయిల్ సుమారు 40 శాతం వరకు ఉండగా, ట్రంప్ ఒత్తిడి వల్ల ఆ దిగుమతులను 20 శాతానికి తగ్గించాలని చెప్పడం వల్ల దాదాపు ఒక లక్ష కోట్ల వరకు నష్టం సంభవించే ప్రమాదం ఉందని వివరించారు.

అలాగే, కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసిన "మేక్ ఇన్ ఇండియా" విధానాన్ని పక్కన పెట్టి, అమెరికా ఉత్పత్తులపై ఉన్న టారిఫ్‌లను పూర్తిగా తొలగించడం ద్వారా దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల మొత్తం మీద రెండు లక్షల నుంచి



మూడు లక్షల కోట్ల రూపాయల వరకు భారత ఆర్థిక వ్యవస్థకు నష్టం కలగనున్నట్లు అంచనా వేశారు. ఈ కీలక అంశాలపై బీజేపీ నేతలు సమాధానం చెప్పే ధైర్యం లేకుండా, వాస్తవాల నుంచి తప్పించుకుంటు న్నారని విమర్శించారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలను సూటిగా అడుగుతుంటే, అధికార పక్షం స్పందించలేక ఇబ్బంది పడుతోందని తెలిపారు. చివరగా, దేశ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం కొనసాగుతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.



## బోరింగ్ చేతి పంపుకు మరమ్మతులు చేపట్టించిన సర్పంచ్

కెరమెరి, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి): కెరమెరి మండల కేంద్రంలోని గోయాగావ్ గ్రామంలో ఉన్న తాగునీటి బోరింగ్ చేతి పంపు కొద్ది రోజులుగా పనిచేయకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ ఆత్రం ఆనందరావు గారు, ఉప సర్పంచ్ రాందాష్ గారి దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించారు. సర్పంచ్ ఆత్రం ఆనందరావు గారు ప్రత్యేక చొరవ తీసుకొని చెడిపోయిన బోరింగ్ చేతి పంపుకు తక్షణమే మరమ్మతులు చేపట్టించి, తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలవాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి): మంచిర్యాలలో నియోజకవర్గంలో ప్రజా పాలన గాడి తప్పింది ఈ గాడి తప్పడం కారణంగా ప్రజలు రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ విమర్శించారు. మంచిర్యాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో నే కాంగ్రెస్ పాలనపై చార్జీషీట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ, నాయకులకు అధికారమనేది ఇవ్వాళ ఉంటుంది రేపు పోతుంది కానీ ప్రజలకు మేలు చేయాలనేదే నాయకునికి ఉండాల్సిన లక్షణం అన్నారు. ఇక్కడ నుంచి దాడులు ఎదుర్కొన్న వారు ఎందరో ఆదిలాబాద్ జైలు పాలైతే ఎంతోమందిని నేను పరమాశించడానికి వెళ్ళాను కానీ వాళ్ళు చెబుతున్న బాధలు విన్నప్పుడు నా గుండె బరువైపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఇలాంటి నాయకున్ని మనం ఎన్నుకుంటే రేపు మాకు ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇచ్చి చూడాలని ప్రజల్ని కోరుకుంటున్నానని అన్నారు. .అదేవిధంగా దీనితోపాటు చార్జి సీటుకు సంబంధించిన పాంప్లేటు కూడా ఇందులో పెట్టడం జరుగుతుందని, అని ఇతర విషయాలపై కూడా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్,.పెద్దపెల్లి ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ .జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి , వెంకటేశ్వరరావు, తుల ఆంజనేయులు ,ముఖేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## 51 వ డివిజన్ అభ్యర్థి నీలి స్వప్న - శ్రీనివాస్ ల గెలుపు కోసం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రచారం

మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మీ నగర్, వికాస్ నగర్, ఒడ్డేరా కాలనీ, మారుతి నగర్ ల నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న సామాజిక ఉద్యమ కారుడు సింగరేణి విశ్రాంత కార్మికుని కుమారుడైన నీలి శ్రీనివాస్ -స్వప్న లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బుధవారం సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీమతి స్వప్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ లకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గత 10-12 సంవత్సరాల కాలం నుంచి లక్ష్మీ నగర్ , వికాస్ నగర్, ఒడ్డేరా కాలనీ ప్రజలతో మమేకమై ఎన్నో సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించిన శ్రీమతి నీలి స్వప్న - సోము శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ 51 వ డివిజన్ కు టికెట్ కేటాయించిన మంచిర్యాల ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు కు, మంచిర్యాల జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సురేఖ కు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్య సింగరేణి విశ్రాంత కార్మికుని కుమారుడైన సోము శ్రీనివాస్ - నీలి స్వప్న ను డివిజన్ లోని ప్రజలు అత్యధిక మెజారిటీ తి గెలిపించినట్లైతే 51 వ డివిజన్ లోని ప్రజలు ఎదురుకునే మౌలిక సమస్యలను ఎం ఎల్ ఏ సహకారం తో పరిష్కరించ దానికి కృషి చేస్తారని ఓటర్లకు తెలిపారు. నీలి శ్రీనివాస్ ఒడ్డేరా కాలనీ లో పోశమ్మ గుడి కి అక్కడి ప్రజలు అడిగిన వెంటనే టెంట్ సామాన్, సౌండ్ బాక్స్ ఇప్పించిన మనసున్న మహారాజు అని అదే విధంగా కరోనా మహామరీ రోజులలో లాక్డౌన్ సమయంలో వందలాది నీరు పేదలకు నిత్యావసర సరుకులు అందించిన గొప్ప సేవ నిరతుడని , లక్ష్మీ నగర్ కాలనీ లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎదురయే



సమస్యలను పరిష్కరించడానికి గణేష్ మహారాజుని ఊరేగింపు చేయడానికి ట్రాలీ కూడా స్వంత డబ్బులతో చేయించి ఇచ్చిన సోము శ్రీనివాస్ - స్వప్న ను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా నీలి స్వప్న - సోము శ్రీనివాస్ ల చేతి గుర్తుకే ఓటు అన్నారు. అతి తక్కువ కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు ఇప్పిస్తానని అదే విధంగా అర్హులైన వారికి వైట్ రేషన్ కార్డ్స్, స్వంత ఇళ్లు లేని సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు స్థలాలను కూడా సింగరేణి, ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పియడానికి కృషి చేస్తానని ఎం ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, కార్యదర్శి అడిచర్ల రాజేశం , ఉపాధ్యక్షులు చెట్ల రామయ్య, నాయకులు చిప్ప రామస్వామి, రాజిరెడ్డి, జి లక్ష్మణ్, జి శ్రీనివాస్, జె నారాయణ తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలు సాధించాలి

**ఏరియా జీఎంలకు సీఎండీ డి.కృష్ణ భాస్కర్ ఆదేశం**



**మంచిర్యాల, 4,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డి. కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బుధవారం సాయంత్రం బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎండి మాట్లాడుతూ, నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల లో భాగంగా గడపగడప ప్రచారం లో పాల్గొన్న ఐఎన్టియుసి నాయకులు



**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. శంకర్రావు ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ఎన్నికల ప్రచారం ను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ సింగరేణి కార్మిక వాడల్లో కార్మికులను, వారి కుటుంబాలను కోరారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, టీపీసీసీ ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి , జనక్ ప్రసాద్ ల ఆదేశానుసారం, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు డిసిసి మాజీ అధ్యక్షురాలు సురేఖమ్మ ఆశీస్సులతో మంచిర్యాల కార్పొరేషన్ లోని 25,27వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట రజిత-శ్రీనివాస్, కొండ్ర రాజేశ్వరి-లింగయ్య లకు మద్దతుగా ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి సాధ్యమైతుందని ప్రజలకు కాలనీలో మౌలిక వసతులు,రోడ్లు,విద్యుత్ దీపాలు, కాలువలు,రేషన్ కార్డులు,విద్యా ,వైద్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాలనీలో ప్రజలకు వివరించారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు అహర్నిశలు కష్టపడుతున్నారని అందుకు నిదర్శనం స్మశాన వాటిక ఆసియాలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. స్కూల్స్, కాలేజీ,ఐటీ పార్కు, ఆటోనగర్,ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్ , ప్రజల సౌకర్యార్థం రోడ్లు వెడల్పు చేయడం జరుగుతుందని, రోడ్లు వెడల్పుతో హైవే లను అనుసంధానం చేస్తున్నారని, అందుకు కోసం 60 మున్సిపల్ కార్పొరేషన్ స్థానాలను గెలిపించాలని కోరారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో సింగరేణి కార్మికులు అధికంగా ఉన్నందున పెద్దలు జనక్ ప్రసాద్ ప్రభుత్వం తో మాట్లాడి మారు పేర్లు విజిలెన్స్ కోర్టు కేసులో పరిష్కరించాలని. సొంతింటి పథకం పై కమిటీ ఇతర సింగరేణి కార్మికులందరి సమస్య లను పరిష్కరిస్తారని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,బి జనప్రసాద్ నాయకత్వం బలపడి కార్మికులకు మరిన్ని మౌలిక సదుపాయాలు,జీవన ప్రమాణాలు పెరిగే విధంగా ప్రభుత్వ పథకాలను, నిధులను ప్రభుత్వం ద్వారా తెచ్చి అభివృద్ధి చేస్తారని ఇతర పార్టీ అభ్యర్థుల మాయ మాటలు నమ్మవద్దని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జె.శంకర్రావు , సిహెచ్ భీమ రావు ,గరిగే స్వామి ,కలవేన శ్యామ్ ,తిరుపతి రాజు , ఏను రవీందర్ రెడ్డి ,పేరం రమేష్ , , ఐరెడ్డి తిరుపతి రెడ్డి గారు,బేగల శ్రీనివాస్,, భీమ్ రవి ,పిన్నింటి మల్లారెడ్డి , వెంకటేశ్వర్లు , జీవన్ రావు ,చల్ల జయభరత్ రెడ్డి ,మనోజ్ గారు, చిట్టి చందు ,ఏగెన సాగర్ ,మద్దెల వెంకటేష్ గారు,రావుల అనిల్ , అశోక్ పాల్గొన్నారు.



# నిస్వార్థంగా గ్రామాభివృద్ధి కి కృషి చేయాలి.

**జన్నారం,ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు దాముఖ కరుణాకర్ అన్నారు. జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో గెలిచినటువంటి మాల కుల సంఘ ప్రజాప్రతినిధులను బుధవారం రోజున మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్లో మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం అధ్యక్షుడు దాముఖ కరుణాకర్ మాట్లాడుతూ మాలలంతా ఐక్యతగా ఉండాలని, మాల ప్రజా ప్రతినిధులు అంతా నిస్వార్థంగా సేవ చేయాలని, తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నప్పుడే నిజమైన గౌరవం సమాజంలో ఉంటుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపినటువంటి సేవా మార్గంలో ప్రజాప్రతినిధులందరూ నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాదం పెల్లి సర్పంచ్ సామల విజయలక్ష్మి లక్ష్మీరాజ్యం, కిష్టాపూర్ ఉపసర్పంచ్ కోలాదేవపాల, కలమడుగు ఉపసర్పంచ్ పాత లింగన్న, మరియు వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, మాల మహానాడు, రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు, బొట్ల సంజీవ్, కోడి ఇసాక్, ప్రధాన కార్యదర్శి కంద్లే శ్రావణ్, భరత్ కుమార్ ,పిట్ట రాజారావు, అలుగునూర్ పద్మారావు, మగ్గిడి తిరుపతి, పిట్ట రాజారావు, అక్కవతల దేవయ్య, పాత బాలరాజు, మేకల మాణిక్యం, గద్దల పవన్, అల్లాటి రాజన్న బత్తుల ప్రకాష్, మాల మహానాడు యువజన అధ్యక్షులు శరత్, యువకులు మంత్రి రాజు ,అజయ్, సుధాకర్, లడ్డు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అడుగు ప్రజల కోసమే: రూప్నర్ రమేష్



**ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** కసాబ్వాడి & హీరాపూర్ ప్రాంతాలను కలిగి ఉన్న 9వ వార్డ్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీ రూప్నర్ రమేష్ గారు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పని చేస్తామని పేర్కొన్నారు. ప్రతి అడుగు ప్రజల కోసమే, ప్రతి నిర్ణయం అభివృద్ధి కోసమే అన్న నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి, కసాబ్వాడి & హీరాపూర్ ప్రాంతాల కౌన్సిలర్గా శ్రీ రూప్నర్ రమేష్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మద్దతుదారులు, నాయకులు ప్రజలను కోరారు.

# వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలి



**జన్నారం,ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి):** వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలని జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్ మోహన్ సూచించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామంలో శిక్షణా పొందిన ఆదివాసులకు బుధవారం రోజున అటవీ శాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వెదురు ఉత్పత్తులు మరియు శిక్షణా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న సమాజానికి అనుగుణంగా తక్కువ ముడి సరుకుతో ఎక్కువ ధర వచ్చే కళాకృతులు తయారు చేస్తే మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఆసక్తితో కేంద్రాన్ని నిర్వహించుకునే వారికి తమ శాఖ సహాయం ఎల్లవేళల ఉంటుందని చెప్పారు. ఇంధనపల్లి రేంజ్ అధికారి జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. వెదురు ఉత్పత్తుల కేంద్ర నిర్వహణకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని చెప్పారు. అటవీ రక్షణతో పాటు ఇలాంటి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖశిక్షణా కేంద్ర నిర్వహణకు తోడ్పడిన ఈడిఐఐ మరియు హైటికాస్ స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. ఈడిఐఐ ప్రాజెక్టు మేనేజరు భుక్యా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల మహిళలు నిర్వహించుకునే కుటీర పరిశ్రమలకు తమ సంస్థ పూర్తిగా తోడ్పాటు ఉంటుందని చెప్పారు. నాణ్యతగా వస్తువులను తయారు చేస్తే మార్కెటింగ్ కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ బాపురెడ్డి మాట్లాడుతూ.. అటవీ రక్షణతో పాటు తమ సంస్థ జీవనోపాదులను గుర్తించి గ్రామీణా ఆదివాసుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్వీజీ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ రవి కుమార్ మాట్లాడుతూ.. వెదురు గడలతో నైపుణ్యంగా తయారు చేసిన వస్తువులు బాగున్నాయని, కేంద్ర అభివృద్ధికి నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. స్వచ్ఛంద సంస్థల కన్సల్టెంట్ చంద్రమోహన్ మాట్లాడుతూ.. వర్క్ షాపులో తయారుచేసే వస్తువులు నాణ్యతగా ఉంటే మార్కెట్లో ఎక్కువ ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హైటికాస్ ఉత్తర తెలంగాణ ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఐతీ. ఎనగందుల వెంకట్ మాట్లాడుతూ.. ఎలాంటి వ్యవసాయ భూములు లేని ఆదివాసి నాయకపోడ్ వర్గాన్ని తమ సంస్థ సర్వేలో వారి ఆర్థిక పరిస్థితులను గుర్తించి వెదురు ఉత్పత్తులపై శిక్షణను ఇప్పించినట్లు ఆయన చెప్పారు. ఇలాంటి పనులు చేస్తూ సమాజంలో నూతన ఒరవడిలో జీవన విధానంలోకి మారాలని సూచించారు. శిక్షణకు మరియు ఉత్పత్తి కోసం సహకరించిన అటవీశాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండు నెలల పాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# వాంకిడిలో అనుమానాస్పదంగా పెరిగిన పత్తి కాంటాలు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో పలు పత్తి కాంటాలు అనుమానాస్పదంగా పెరుగుతుండటం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. మండల కేంద్రానికి ఆనుకుని,అర్లి తదితర గ్రామాల ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆనుకుని ఈ కాంటాలు కొనసాగుతుండటంతో నిబంధనల అమలుపై అనేక సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొన్ని కాంటాలు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలతో రైతులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు కాంటాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోనే నిర్వహించాలి. ఇందుకు ముందుగా మార్కెట్ కమిటీ అనుమతులు, చెల్లుబాటు అయ్యే లైసెన్సులు తప్పనిసరి. అలాగే తూకం యంత్రాలకు ప్రభుత్వ ముద్ర ఉండాలి. అయితే వాంకిడిలోని కొన్ని కాంటాల్లో ఇవి అమలవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూకంలో కిలోల తేడాలు వస్తున్నాయని, బస్తాల సంఖ్యలో కోతలు పెడుతున్నారన్న అనుమానాలు రైతుల్లో పెరుగుతున్నాయి. రైతులు చెబుతున్న వివరాల ప్రకారం… పత్తి తూకం పూర్తైన అనంతరం సరైన రసీదులు ఇవ్వకపోవడం,కాలి అయిన తర్వాత వాహనాలు బరువు తేడాగా అనిపించడం, కొనుగోలు ధరలను స్పష్టంగా వెల్లడించకపోవడం వంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల డబ్బులు కూడా వెంటనే చెల్లించకపోవడంతో రైతులు తిరిగి తిరిగి కాంటాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. దీంతో సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అమలు విషయంలోనూ తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ, వాస్తవంగా తక్కువ ధరలకే పత్తి కొనుగోలు జరుగుతోందన్న ఆరోపణలు లేకపోలేదు. ధరలపై ప్రశ్నించిన రైతులకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదని, కొందరు మధ్యవర్తులు పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు, పత్తి కాంటాల వద్దకు భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించడంతో గురువారం వారసంత రోజున ఇతర రోజుల్లో మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు మారుతున్నాయి. ఇరుకైన రహదారులపై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు దెబ్బ తింటుండగా, ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి లోడింగ్అన్‌లోడింగ్ సమయంలో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి,కాలేజీ లాంటివి కనిపిస్తాయని స్థానికులు తెలిపారు. ఎగిసిపడుతున్న ధూళి వల్ల పరిసర ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు, కంటి సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఉదయాన్నే అదే దారి పట్టి పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.



# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11 న జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు బుధవారం నిర్వహించినశిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకో వలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని అన్నారు. 11 న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఛఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన వార్డుకు మంచి పాలన కాంగ్రెస్‌తో సాధ్యం: ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్, టౌన్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 15వ వార్డులో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గారు నియోజకవర్గం ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆత్రం సుగుణక్క గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని పేర్కొన్నారు. 15వ వార్డులో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్‌ను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.



# సింగరేణిలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని అమలు కై కృషి చేస్తాం

**మంచిర్యాల, 4, ఫిబ్రవరి,( ప్రజా జ్యోతి):** సింగరేణిలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని అమలు కై కృషి చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు.దింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సి హెచ్ పి లో గేట్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, వేజ్ బోర్డు శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడానికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఇటీవల నూతనంగా శ్రీరాంపూర్ సి ఎచ్ పి కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకున్న నాయకులను కార్మికులకు అలాగే యాజమాన్యానికి పరిచయం చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా సిహెచ్ లో పి 2,పి 3 క్రషర్ దగ్గర ఏసీలు సరిగా పనిచేయడం లేదా లేనందున కూల్ కావడం లేదని కావున వాటిని వెంటనే క్లీన్ చేయాలని, ఫ్యాబ్రికేషన్ షెడ్డు ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. క్యాంటీన్లో మెరుగైన వసతులను పెంచాలని క్యాంటీన్ కి సంబంధించిన సరైన మెటీరియల్ లేదని కావున కార్మికులకు సరిపడే మెటీరియల్ ని అందించి, నాణ్యమైన అల్పాహారాన్ని అందించాలని కార్మికులు వారి దృష్టికి తీసుకువచ్చారని వెంటనే వాటిని పరిష్కారం చేయాలని యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. వారు సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఫిట్ కమిటీని యాజమాన్యానికి పరిచయం చేయడం జరిగిందని యాజమాన్యం ఇటీవల ఎన్నికైన



కమిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే వాటిని యాజమాన్యం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ఇటీవల ఎన్నిక కాబడిన కమిటీ సమిష్టి గా స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 44 కార్మిక చట్టాలకు బదులు 4 లేబర్ కోడ్లుగాగా విభజించి వాటిని అమలు చేయడానికి నిరసిస్తూ ఈనెల 12 న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గమంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, ఫిట్ కార్యదర్శిలు గుడిగంటి నర్సింగరావు, జిల్లాల రవి,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫీట్ సహాయ కార్యదర్శి సాయి రాజు, సహాయ కార్యదర్శి అశోక రెడ్డి, శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గజ్జి రమేష్, ఇంచార్జ్ మావో,ఘా రిలే సెక్రటరీ జనగామ నారాయణ, బి.సెక్రటరీ కల్లేపల్లి శ్రీనివాస్,సి-రిలే సెక్రెటరీ జోగుల ప్రభాకర్, జనరల్ షిఫ్ట్ సెక్రెటరీ కలమడుగు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని ప్రధాన కాల్వలో,రహదారుల ఇరువైపులా రోడ్లకు అనుకుని గత కొంతకాలంగా చెత్త పేరుకుపోవడంతో ఆటంకం ఏర్పడింది. ప్లాస్టిక్ కవర్లు, గృహ వ్యర్థాలు, ఇతర మురుగు కాల్వలో చేరడంతో నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లింది.అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొనడమే కాకుండా, దోమల బెడద పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్న ఆందోళన వ్యక్తమైంది. ఈ సమస్యపై గ్రామస్థుల నుంచి గ్రామ సభలో ప్రశ్నలు అందడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించారు. కాల్వలో పేరుకుపోయిన ఇతర చోట్ల అలుముకున్న చెత్తను తొలగించి పునరుద్ధరించాలని ఆయన పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలిచ్చారు. కార్యదర్శి ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులు వాడై సంజీవ్ కుమార్, దుర్గం మారుతీ పనిముట్ల సహాయంతో ప్లాస్టిక్, మురుగు చెత్తను తొలగించారు. గంటల తరబడి శ్రమించి శుభ్రపరిచడంతో నిలిచిపోయిన చెత్తాచెదారం తీసివేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ, కార్యదర్శి మాట్లాడుతూ... ప్రజలు చెత్తను కాల్వల్లో, రోడ్ల పక్కన వేయడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను నిర్దేశిత సేకరణ కేంద్రాల్లో మాత్రమే వేయాలని సూచించారు. ఇకపై కాల్వలు, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, తరచూ పరిశీలనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పారిశుధ్య చర్యలతో గ్రామంలో పరిశుభ్రత వాతావరణం నెలకొంటుందని, వర్షాకాలంలో మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఇది ఉపయోగపడుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ తరహా చర్యలు కొనసాగితే గ్రామం మరింత పరిశుభ్రంగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# అమాయక ప్రజలకు న్యాయం చేయండి: వాంకిడి రేషన్ షాప్ డీలర్‌పై ఫిర్యాదు

**గ్రామస్థుల ఆందోళన నరేష్ రెషన్ డీలర్ స్థానికంగా లేరు, బియ్యం సరఫరాలో లోపాలు**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** వాంకిడి గ్రామపంచాయతీ రేషన్ షాప్ నంబర్ 15 డీలర్ నాగుల నరేష్ స్థానికంగా లేని కారణంగా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేశారు. వారు తెలిపారు, డీలర్ బియ్యం కోసం వెళ్తే అమర్యాదగా వ్యవహరిస్తున్నాడట, తూకంలో లోపాలు చేసి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నాడట. కొంత బియ్యాన్ని అధిక ధరకు ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్నాడని కూడా ఆరోపించారు. ఫిర్యాదులో పాల్గొన్నవారిలో సర్పంచ్ చునర్కర్ సతీష్, మాజీ జడ్పీటీసీ డా. అజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గుర్నులే నారాయణ, జాబోరే గణేష్, మండొకర్ అనిల్ తదితరులు ఉన్నారు. గ్రామస్థులు డీలర్‌పై వెంటనే చర్య తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు

**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** గత మూడు రోజుల నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు బ్యాంకులు,ఎటిఎం ల వద్ద వారి నెల పెన్షన్ జమ కాకపోవడంతో పడిగాపులు కాయడం జరిగింది. ముఖ్యంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెన్షన్ ఖాతా ఉన్న విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ జమ కాలేదు.గోదావరి ఖని సిఎంపిఎఫ్ అధికారులను సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంప్రదించడం జరిగింది. ఈ సమస్యను సిఎంపిఎఫ్ అధికారుల దృష్టికి తీసుకొని పోవడంతో వారు ఎస్ బి ఐ నోడల్ బ్యాంక్ ధన్ బాద్ వారితో మాట్లాడి సాంకేతిక సమస్యను పరిష్కరించి నిన్న ( మంగళవారం) రాత్రి నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా దారులకు పెన్షన్ జమ కావడం జరిగింది.ఇందుకు కృషి చేసి పెన్షన్ దారులకు మనో ధైర్యం కల్పించిన సిఎంపిఎఫ్, ఎస్ బి ఐ వారికి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ తెలిపారు.

# ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**

**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** రాబోయే మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని 22,27,29,54,55 వ డివిజన్ లలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ ఇంచార్జ్ తుంగల సత్య నారాయణ , మంచిర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్ల భూమేష్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,టీబి జి కే ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లా మున్సిపల్ సమరండ ప్రజల తీర్పు ఎవరికి శిక్ష?

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి : మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలా కనిపిస్తున్నాయా? లేక రాజకీయ నాటకంగా మారాయా? అన్న ప్రశ్నే ఈరోజు గల్లీ గల్లీ వినిపిస్తోంది. కండువాల రంగులు మారుతున్నాయి గానీ, ప్రజల జీవితం మారుతోందా? అన్న సందేహం మాత్రం అలాగే ఉంది.ఏఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ "మా వారినే గెలిపించండి" అంటూ ప్రభుత్వ బలాన్ని చూపిస్తోంది. కానీ అధికారమే గెలుపుకు హామీ కాదు అన్న సత్యాన్ని చరిత్ర పదేపదే నిరూపించింది. హామీలు కాగితాలకే పరిమితమైతే, సంక్షేమం ప్రచారానికి మాత్రమే ఉపయోగపడితే ప్రజలు తీర్పు చెప్పకుండా ఉండరు. ఇక బీఆర్ఎస్ పార్టీ "గత అభివృద్ధి"ని గుర్తు చేస్తోంది. కానీ ప్రజలు అడుగుతున్నది గతం కాదుడ ఈరోజు సమస్యలకు పరిష్కారం. మున్సిపాలిటీల్లో నీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక అంశాలు ఎవరి పాలనలో ఎలా ఉన్నాయన్నదే ఓటు బరువును నిర్ణయించనుంది. ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తున్న విషయం ఏంటంటే పార్టీల మధ్య పోటీ కన్నా, ప్రజల సహనం పరీక్షకు గురవుతోంది. గల్లీ గల్లీకి వచ్చి ఓటు అడిగే నాయకులు ఎన్నికల తర్వాత కూడా అదే గల్లీల్లో కనిపిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలదే. కాంగ్రెస్‌కు ఇది అధికార అహంకారానికి పరీక్ష. బీఆర్ఎస్‌కు ఇది రాజకీయ ఉనికికి పరీక్ష. ఇద్దరూ గెలుపు లెక్కల్లో మునిగిపోయారు గానీ,




ఓటమి పాఠాన్ని గుర్తించడంలో వెనుకబడ్డారు. ప్రజలు ఈసారి పార్టీ గుర్తును కాదు పనితీరును తూకం వేస్తున్నారు. అభ్యర్థి మాటలకు కాదు అతని నడకకు విలువ ఇస్తున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలు ఎవరి ఖాతాలో ఎన్ని సీట్లు పడతాయన్నది కాదు అసలు విషయం. ప్రజల తీర్పు ఎవరికీ హెచ్చరికగా, ఎవరికీ గుణపాఠంగా మారుతుందన్నదే అసలైన ఫలితం. మంచిర్యాల జిల్లా ఓటరు మౌనంగా ఉన్నాడ కానీ ఆ మౌనమే ఈసారి రాజకీయాలను కుదిపేసే తీర్పుగా మారే అవకాశముంది. జిల్లాలో ఎవరిది పై చేయి అవుతుందో వేచి చూడాల్సిందే

# సోషల్ మీడియా వేదికలపై ప్రత్యేక నిఘా

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాల పరిధిలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ఇతరులను అవహేళన చేసే వ్యాఖ్యలు, అసభ్య పదజాలం, వ్యక్తిగత దూషణలు, కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, అలాగే ఇతరుల మనోభావాలను దెబ్బతీసే వాక్యాలు లేదా వీడియోలు, ఫొటోలు పోస్టు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే విధంగా అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేయడం నేరమని, అటువంటి చర్యల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, అభ్యంతరకర



పోస్టులు లేదా సందేశాలు కనిపిస్తే ప్రజలు వెంటనే జిల్లా పోలీసు శాఖకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌ను 8712670505 / 551 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించి, పోలీస్ శాఖ కు సహకరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి అగల్ డ్యూటీ రాణి!

నస్పూర్ ఫిబ్రవరి04(ప్రజాజ్యోతి ):ంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అగల్ డ్యూటీ రాణి బరిలోకి దిగారు.కాంగ్రెస్ పార్టీ జెండాను భుజస్కందలపై మోస్తూ,అభివృద్ధే ధ్యేయంగా ప్రజల ముందుకు వచ్చిన ఆమెకు డివిజన్ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఓ సోదరిగా,ఓ ఆడబిడ్డగా తనకు అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అగల్ డ్యూటీ రాణి,స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతున్నారు.ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి సమస్యలు,పారిశుధ్య లోపాలపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను గమనించి,వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. డివిజన్ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వచ్చిన అగల్ డ్యూటీ రాణి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను తీసుకువస్తానని తెలిపారు.యువతను స్వయం ఉపాధి వైపు నడిపించేలా శిక్షణ కేంద్రాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే పథకాలను అమలు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆమె,డివిజన్‌లో ఆధునిక సదుపాయాలతో కూడిన లైబ్రరీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వెల్లడించారు.చదువుకునే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు అవసరమైన వసతులు కల్పిస్తానని భరోసా ఇచ్చారు.ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమావేశాలు,పాదయాత్రల్లో మహిళలు,యువత,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆమెకు మద్దతు ప్రకటిస్తున్నారు. నిజాయితీ, సేవాభావంతో పనిచేస్తానన్న ఆమె మాటలకు ఆకర్షితులైన ప్రజలు ఆమెకు నీరాజనం పడుతూ ఆశీర్వాదాలు అందజేస్తున్నారు.



# ప్రజల సహకారంతోనే టీబీ రహిత సమాజం సాధ్యం.

లక్షెట్టిపేట ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి) : ప్రజల సహకారంతోనే టీబీ రహిత సమాజం సాధ్యమని వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు . బుధవారం చందారం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. ప్రజలందరి సహకారంతో త్వరలోనే టీబీ రహిత భారతదేశం దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. లక్షెట్టిపేట మండలం లోని కొత్తూర్ గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా రెండవ విడత కార్యక్రమంలో అనుమానితులందరికీ పోర్టబుల్ మొబైల్ ఎక్స్ రే ద్వారా ఎక్స్ రే పరీక్షలు నిర్వహించి టీబీ నిర్ధారణ చేసినట్లు తెలిపారు. గత మూడు రోజుల నుండి కొత్తూర్, దౌడెపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో క్యాంపులు నిర్వహించి 265 మందికి ఎక్స్ రే పరీక్షలు 80 మందికి తెమడ పరీక్షలు, 200 మందికి షుగర్, బీపి తోపాటు సాధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూపర్ వైజర్లు శోభ, టీబీ సూపర్ వైజర్ సురేష్, ఎంఎల్ హెచ్ పి లు సుమలత, అక్షయ, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం యేసువర, మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాల శాశ్వత వేదికకు శ్రీకారం

కెరమెరి, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి: నూతనంగా మంజూరైన గ్రామైక్యా మహిళా స్వయం సహాయక సంఘ భవన నిర్మాణానికి బుధవారం కెరమెరి గ్రామంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు సమాఖ్యలకు శాశ్వత వేదికగా ప్రభుత్వం రూ.10 లక్షల వ్యయంతో సొంత భవనాలను నిర్మించనుందని తెలిపారు. ఈ భవనాన్ని మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉత్పత్తుల విక్రయం మరియు ప్రదర్శన కేంద్రంగా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వీవో ప్రెసిడెంట్ తానుబాయి, సీసీ ధన్ రాజ్, వివోఏ రమేష్, నాయకులు వికార్, రాంచందర్, ముజీబ్, రాథోడ్ సుదర్శన్, రఘునాథ్, ఆఫ్జల్‌తో పాటు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

**ఎస్టిపిపి లో ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్‌కు ఘన వీడ్కోలు**

**జైపూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని ఎస్టిపిపి లో ఏజీఎం (ఫైనాన్సు) గా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై కార్పొరేట్ ఏరియా ఫైనాన్సు విభాగానికి వెళ్తున్న మురళీధర్ ని బుధవారం ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం (ఈ అండ్ ఎం)ఎం. నరసింహ రావు హాజరై, మురళీధర్ ని శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా తోటి అధికారులు మురళీధర్ తో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, ప్లాంట్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. ముఖ్యంగా ఫైనాన్సు విభాగంలో ఆయన చూపిన సమర్థత, పారదర్శకతను కొనియాడారు. 800 మెగావాట్ల పనులకు కీలక సహకారం జిఎం (ఈ అండ్ ఎం)ఎం. నరసింహ రావు మాట్లాడుతూ, మురళీధర్ పనిచేసిన 11 నెలల కాలంలో 800 మెగావాట్ల ప్లాంట్ ఫౌండేషన్ పనులకు సంబంధించిన లావాదేవీలు వేగవంతంగా జరిగేలా కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంట్రాక్టర్లు, ప్రభుత్వప్రైవేటు సంస్థలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, సకాలంలో బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. బదిలీ అధికారుల



జీవితంలో సహజమని, కార్పొరేట్ ఏరియాలో జిఎం గా ఉద్యోగోన్నతి పొందాలని ఆకాంక్షించారు. ఈ మేరకు మురళీధర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగికి పేరు పేరునా ధన్యవాదాలని తెలిపారు. ఎస్టిపిపి తనకు వృత్తిపరంగా ఎంతో అనుభవాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం (ఈ అండ్ ఎం)ఎం. నరసింహ రావు జిఎం (పిసిఎస్) (ఓ.ఎం) ఎం. మదన్ మోహన్ సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతులా,డీజీఎం (సివిల్) అజజుల్లా ఖాన్,డీజీఎం (సి ఐ) శివప్రసాద్ 800 మెగావాట్ల కో-ఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్,డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబుఫైనాన్సు అధికారులు రత్నాకర్, మోబిన్,సతీష్ ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికేపీసీఎల్ మధ్య కీలక భేటీ

**దీర్ఘకాలిక బొగ్గు సరఫరా ఒప్పందంపై సానుకూల చర్చలు**

**మంచిర్యాల, 4,ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, ఐఆర్‌టీఎస్ బుధవారం బెంగళూరులో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేపీసీఎల్) ఉన్నతాధికారులతో కీలక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో కర్ణాటక ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేపీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా, ఐఏఎస్, డైరెక్టర్ (ఫైనాన్స్) కె. నాగరాజు, డైరెక్టర్ (టెక్నికల్) గంగాధర్ లు పాల్గొన్నారు. బళ్లారి, యెర్మరస్, రాయచూర్ థర్మల్ పవర్ ప్లాంట్లకు సంబంధించిన 10 ఎంఎటిపిఎ దీర్ఘకాలిక ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ (ఎఫ్ సి ఏ) చార్జీలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఆగస్టు, 2026 తరువాత కూడా సింగరేణితో బొగ్గు సరఫరా ఒప్పందాన్ని కొనసాగించాలన్న ఆసక్తిని కేపీసీఎల్ వ్యక్తం చేసింది. సింగరేణి సంస్థ నుంచి జి -5 నుంచి జి -11 గ్రేడ్‌ల నాణ్యమైన బొగ్గును నిరంతరంగా సరఫరా చేయాలని, అలాగే ఎంసీఎల్ ల్యాండెడ్ ఖర్చులకు అనుగుణమైన ధరల విధానం అమలు చేయాలని కేపీసీఎల్ సూచించింది. ఇదే



సమయంలో సుమారు 380 కోట్ల బొగ్గు బిల్లుల బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని కేపీసీఎల్ అధికారులు హామీ ఇచ్చారు. నాణ్యమైన బొగ్గు సరఫరా, ధరల సమంజసీకరణ, దీర్ఘకాలిక ఒప్పందం కొనసాగింపుపై పరస్పర అవగాహన కుదరడంతో సమావేశం సానుకూలంగా ముగిసింది. కేపీసీఎల్ సింగరేణి సంస్థల మధ్య కొనసాగుతున్న దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యం భవిష్యత్తులో మరింత బలపడనుందని ఇరు పక్షాలు వెల్లడించారు.

# మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్ల పరిశీలన

**జైపూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న జైపూర్ మండలంలోని వేలాల మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, గోదావరి నది తీరం, ఆలయ ప్రాంగణం, గుట్టపై ప్రాంతంలలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పనులను ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. జాతర సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులు తెలిపారు. ఈ పరిశీలన తహసీల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీఓ శ్రీపతి బాపురావు, ఎస్ఐ రాజశేఖర్,గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నాగేష్,ఉప సర్పంచ్ సుందిళ్ల రాయలింగు, ఆలయ ఈఓ బి. రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎస్. రాకేష్, వార్డు సభ్యులు, ఎస్‌టిపిపి డీజీఎం నరసింహులు, డీజీవైఎం లు కిరణ్ బాబు, ఇతర సింగరేణి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై దృష్టితో 18వ వార్డులో రేణుక ఇంటింటి ప్రచారం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 18వ వార్డులో బిఆర్ఎస్‌సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్థి ఈరవేన రేణుక, రవికుమార్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన వారు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. వార్డులో ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను తెలుసుకుంటూ, కంకికోడవలి (కారు) గుర్తుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ ప్రవేశపెట్టిన "కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి", "కాంగ్రెస్ బాకీ" కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రచారం అనంతరం రేణుక మాట్లాడుతూ, ప్రజల నమ్మకమే తమ బలమని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలతో కలిసి ముందుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, సిపిఐ నేతలు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఆర్టీసీ బస్సు ఆపాలి

పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో అధికారికి వినతిపత్రం

**జైపూర్ ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఆర్టీసీ బస్సు విద్యార్థులకు ఆపాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) నాయకులు మంచిర్యాల ఆర్టీసీ డిపో కార్యాలయంలో అసిస్టెంట్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 160 మంది విద్యార్థులు చదువుతుండగా అందులో 50 మంది బాలికలు ఉన్నారు. కళాశాల ముందు బస్సు ఆగకపోవడంతో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు రాకపోకల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ అన్నారు. బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకొని కళాశాల ముందు ఆర్టీసీ బస్సు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమస్యను ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆమె ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి. సౌమ్య, అంజలి, అను తదితరులు పాల్గొన్నారు.



## నస్పూర్‌లో సింగరేణి సేవా సమితి వృత్తి శిక్షణ తరగతుల పరిశీలన

**నస్పూర్ ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి) :** నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ వృత్తి శిక్షణ కోర్సుల తరగతులను డీజీఎం (పర్సనల్) శ్రీ ఎస్. అనిల్ కుమార్ గారు ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో సుమారు 555 మంది మహిళలు వివిధ రకాల వృత్తి శిక్షణ కోర్సుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని పేర్కొని, తరగతులకు విధిగా హాజరై ఫ్యాకల్టీ నుండి పూర్తి స్థాయిలో నైపుణ్యాలు నేర్చుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు ఇతరులకు కూడా మార్గదర్శకులుగా నిలవాలన్నారు. డీజీఎం గారు హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, శిక్షకులతో మాట్లాడి



మహిళల హాజరు, వారి పురోగతి, శిక్షణ స్థాయి గురించి వివరాలను తెలుసుకున్నారు. శిక్షణ నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పీఓ మరియు సింగరేణి సేవా సమితి అధికారి శ్రీ ఎస్. సురేందర్ గారు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల హాస్టల్ ను జిల్లా పాలనధికారి వెంటనే సందర్శించాలి

**జై గౌడ జాతీయ కమిటీ జిల్లా అధ్యక్షులు బైరగోని సతీష్ గౌడ్ తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి:** కొమురం భీం జిల్లాలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా పాలన అధికారి జిల్లా అధికార యంత్రం బాధ్యతగా సందర్శించి విద్యార్థుల స్థితిగతులను మౌలిక వసతులను ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించాలని కొమరం భీం జిల్లా జై గౌడ జాతీయ కమిటీ జిల్లా అధ్యక్షుడు మరియు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని సతీష్ గౌడ్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పేద విద్యార్థుల పట్ల ఆయా హాస్టల్ పరిస్థితుల పైన ప్రత్యేక శ్రద్ధ లేకపోవడమే బాధ్యతయుధం కానరాకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని దాక్షగా మిగిలాల్సిన పరిస్థితి




జిల్లా అధికార యంత్రాంగం జిల్లాలో గల హాస్టల్లో మౌలిక వసతుల పైన ప్రభుత్వానికి సరి అయిన సమయంలో నివేదికలు సమర్పించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నాణ్యమైన విద్య కొమురం భీం జిల్లా విద్యార్థులకు అందే విధంగా చూడాలని కోరారు

## కేరమేరి మండలం సుల్తాన్‌గూడ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు

**కెరమేరి పిబ్రవరి 4,ప్రజా జ్యోతి:** కేరమేరి మండలంలోనికేంద్రంలోని సుల్తాన్‌గూడ గ్రామం 11వ వార్డులో సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆధ్వర్యంలో బుధవారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యుడు షేక్ అబ్దుల్ సమద్, కాంగ్రెస్ కార్యకర్తలు తలీమ్ ఖాన్, షేక్ ఫయాజ్, జావీద్ ఖాన్, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్‌లో వేగం పుంజుకున్న కాంగ్రెస్ ప్రచారం

**ఆసిఫాబాద్ టౌన్, పిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ కార్యకలాపాలు ఉద్ధృతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రూప్నర్ రమేష్ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ గార్లు పాల్గొని సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయ కొట్టి కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం అజ్మీర శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, పట్టణ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి అందాలంటే హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు తన్ను భాయ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో పార్టీలో ఆయనకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి విజయం సాధించేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గుండ స్నేహశ్యామ్‌కు డీసీసీ అధ్యక్షురాలి గడపగడపకు ప్రచారం

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ స్నేహశ్యామ్‌కు మద్దతుగా డీసీసీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పరిచయం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 13, 14వ వార్డు ఇన్‌చార్జులు కిషన్ గౌడ్, రాము, కమల్‌నాథ్ రెడ్డి, సోమశేఖర్, మహమ్మద్, మానే సంతోష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**తిర్యాణిలో అవగాహన సదస్సు**



**తిర్యాణి పిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి పెను భూతంలా విస్తరిస్తున్న తరుణంలో, దాని నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. 'సంపూర్ణత అభియాన్ 2.0' కార్యక్రమంలో భాగంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేముల మల్లేష్, డాక్టర్లు పల్లవి, కృష్ణలు మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు తమ జీవనశైలిలో విప్లవాత్మక మార్పులు చేసుకోవాలని సూచించారు. అనంతరం, క్యాన్సర్ రహిత సమాజం కోసం శ్రమిస్తామని వైద్య సిబ్బంది మరియు ప్రజలతో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేష్, యశ్వంత్, అక్షిత్, ఎంపీఓ ప్రశాంత్, మరియు వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# నూతన సర్పంచులకు ఘనంగా సన్మానము

**కెరమేరి, జనవరి ప్రజా జ్యోతి:** కెరమేరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆత్రం కుసుం రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మునీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలు పేద ప్రజలకు చేరేలా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆత్రం లక్ష్మణ్, ఆనంద్ రావ్, అనసూయ,కార్పెత విమలాబాయి, ఉప సర్పంచులు మొహర్లే రాందాస్, సుజాతతో పాటు మండల నాయకులు



ఎల్లప్ప తిరుపతి, బాబూరావు, విశ్వనాథ్, నాగేష్, శంకర్, మలి సంఘము మండల అధ్యక్షులు కొట్రంగే తిరుపతి, లింబరవ్, న్యాణేష్, ఉత్తం, శ్రీనివాష్, బుచ్చయ్య, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ కళాశాల బస్సుకి తప్పిన పెను ప్రమాదం.

**మావల ఫిబ్రవరి 04 ( ప్రజ్యాజ్యోతి ) :** ఆదిలాబాద్ జిల్లాలోని వ్యవసాయ కళాశాల లో నూతనంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి 55 సిట్లు గల టాటా బస్సు ఆదిలాబాద్ నుండి నిజామాబాదు వెళ్ళే సమయంలో ఆదిలాబాద్ మావల సమీపంలోని దేవాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఒక ఆర్టీసీ బస్సుకోసమేరుపుతో డి కొట్టి వెళ్ళిపోయింది, అదృష్టం ఏమిటంటే బస్సు చివరి భాగం కొంత వరకు కనిపించి కనిపించినట్లుగా నష్టం అయినప్పటికి కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం ససేమిరా అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు, సరైన అనుభవం లేని డ్రైవర్ వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతునప్పటికి, అధికారులు మాత్రం విద్యార్థుల ప్రాణాలు లెక్క చేయకుండా రికమండెషన్ల పేరుతో చేతుకు అదినంత దోచుకుంటూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు, ఒక వేల ఆ ఆర్టీసి బస్సు ఏ మాత్రం అజాగ్రత్తగా బస్సు నడిపిన ఎక్కువ మొత్తంలో ప్రాణనష్టం వాటిల్లుతుందని చెక్ పోస్ట్ సమీపంలో లోని పాదాచరులు, అక్కడి ప్రాయాణికులు మీడియాకు తెలిపారు,ఒక ప్రభుత్వ ఆమోదం పొందినటువంటి వ్యవసాయ కళాశాలకు చెందినటువంటి యాభైఐదు (55) సీట్లు గల టాటా దీూ6 బస్సు నడపటానికి కనీస అర్హత గల డ్రైవర్ ను నియమించాలని యూనివర్సిటీ నుండి ఒక ప్రత్యేక నియామలి అనేది ఉంటుంది, మరి మన ఆదిలాబాద్ జిల్లాలోని వ్యవసాయ కళాశాలలో అనుభవంతో పని లేకుండా, డ్రైవర్ కి ఆ వాహనం పట్ల ఎటువంటి నైపుణ్యం లేకపోయినా ఆ కళాశాల లోని అధికారులకు రికమాండెషన్స్ వాటితో పాటు కరెన్సీ కట్టాలు మాత్రమే కనిపిస్తున్నాయ్, ముఖ్యంగా ఒక డ్రైవర్ కి అతను నడిపించే వాహనం పట్ల సరైన అవగాహనా ఉండాలి, అలా లేకపోవడం వాళ్ళ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి సరైన శిక్షణ నైపుణ్యం లేని వాహన చోదకుల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, ఈ విషయంలో రవాణా వ్యవస్థ ఎన్నో రకాల కార్యక్రమలు చేపడుతున్నపటికి, అనుభవం లేని వాహన చోదకులకు తక్కువ వేతనం ఇచ్చి కళాశాల అధికారులు వాళ్ళ కడుపు నీపూకుంటున్నారు, ప్రభుత్వం ఇకనైనా స్పందించి అనుభవం కల డ్రైవర్లను నియమించి ప్రమాదాలు నియంత్రించే దిశగా చర్యలు తీసుకోవాలని సంఘటన స్థలంలోని ప్రయాణికులు పాదాచరులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్.

**మావల ఫిబ్రవరి 04 (ప్రజ్యాజ్యోతి ) :**



: ఆదిలాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డి. టీ. ఓ. ఎస్ శ్రీనివాస్ మీడియను ఉద్దేశించి మాట్లాడారు, ప్రస్తుతం ఉన్నాటు వంటి రహదారులు ప్రయాణిచెందుకు చాలా వీలుగా ఉన్నపటికీ వాహనాల యొక్క వేగం కూడ అదే తరహాలో ఉన్నాయని, వాహనాలు నడిపే వారు వేగణీయంత్రాన చేస్తూ, ఖచ్చితమైన ట్రాఫిక్ నియమానిబంధనలు పాటిస్తు వాహనాన్ని నడిపేటప్పుడు మూల మలుపుల వద్ద ఓవర్ టేక్ చేయకుండా, అవసరం ఉన్నచోట ఇంటిగేటర్ వేస్తూ వాహనాన్ని జాగ్రత్తగా నడపటం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు, మానవ జీవితం దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం అని అతి వేగంగా వాహనాలు నడిపి తమ కుటుంబాలకు తీరని శోకం మిగిలించొద్దు అని,వాహనాలు వేగంగా నడుపుతూ పాదాచారులకు కాని ఇతర వాహన దారులను ఇబ్బందికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్ మీడియా సమక్షంలో తెలిపారు.

## ఆలయ ఉద్యోగికి ఘనంగా సన్మానించిన వీడిసి..

**బాసర ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** జ్ఞాన సరస్వతి ఆలయ నూతన ఏఈఓ గా బాధ్యతలు చేపట్టిన గంగ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విడిసి అధ్యక్షుడు నూకం లింగారావు సభ్యులు దేవాలయ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మన గుడి మన దేవాలయం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆలయ అభివృద్ధి కొరకు అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని అన్నారు.ప్రతి పండుగ వేళలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ గ్రామం తరపున స్వచ్ఛంద సేవ చేస్తామని లింగారావ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్, రత్నల్లి రమేష్,గురప్ప శంకర్,ఎమ్మేవార్ విజయ్,వడ్ల గణేష్, దావు రాజు,జాదవ్ సంజీవ్ పటేల్,అల్లం అనిల్.





# సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన బాసర విద్యార్థులు

**బాసర, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ గురుకుల విద్యాలయంలోని విద్యార్థులు బుధవారం ముధోల్ మండల కేంద్రంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలలో ప్రతిభను కనబరిచారు. ముధోల్ నియోజకవర్గం సీఎం కప్ క్రీడా పోటీలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. దీంట్లో బాసర కు చెందిన నాగభూషణ విద్యాలయంలోని విద్యార్థిని విద్యార్థులు చెస్ పోటీలలో పాల్గొని గెలుపొందారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయ్యారు. దీంతో పాఠశాలలోని ఉపాధ్యాయుడు బాబురావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పీడీ లు నవీన్, పుష్పలత లకు ఎంఈఓ మైసాజీ, నాగభూషణ విద్యాలయ ప్రిన్సిపాల్ బాబురావు శుభాకాంక్షలు తెలిపారు...

# ప్రజా జ్యోతి దినపత్రిక కథనానికి స్పందన

**నేరడిగొండ ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం లోని నారాయణపూర్ గ్రామపంచాయతీలో గల ధార్మిక నగర్ మరియు గౌలి గూడా గ్రామాల్లో పట్టపగలే స్ట్రీట్ లైట్లు విద్యుదీపాలు వెలుగుతున్నాయి. అని ప్రముఖ (ప్రజా జ్యోతి ): దిన పత్రిక లో గత నెల జనవరి 31 న ప్రచురితమైంది. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి. ఆన్ ఆఫ్ బటన్స్ ని బిగించారు. దీనివల్ల గ్రామాల్లో రాత్రి వేళల్లో ఆన్ చేయించి.ఉదయం బంద్ చేస్తున్నందుకు గ్రామస్తులు విధ్యుత్ శాఖ వారికీ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాజ్యోతి

01 Feb 2026 - Page 8

ృక్ నగర్ గౌలిగూడ గ్రామాల్లో పట్టపగలే విద్యుత్ దీపాలు

ండ జనవరి 31 ( ప్రజా

నేరడిగొండ మండలం
ారాయణపూర్
ంచాయతీలో గల
నగర్ మరియు గౌలి
గ్రామాల్లో పట్టపగలే
ైట్లు విద్యుదీపాలు
తున్నాయి. రాత్రి
ఆన్ చేయించి.
ం ఆఫ్ చేయడానికి
శాఖ అధికారులు
ి ఆన్ఆఫ్ బటన్స్ని
క పోవడంతో 24 గంటలు బల్బులు వెలుగుతూనే
ు. హైవే పక్కన ఉన్న గ్రామాలు అయినప్పటికీ
శాఖ అధికారులకు 24 గంటలు వెలుగుతున్న
దీపాలు కనబడడం లేదా? ఇకనైనా విద్యుత్ శాఖ
ులు స్పందించి. రాత్రి వేళల్లో ఆన్
ి.ఉదయం ఆఫ్ చేయడానికి బటన్స్ను బిగించి.
సమయంలో లైట్లను ఆఫ్ చేయాలని గ్రామస్తులు





# నిర్మల్ పోలీసింగ్ నారిశక్తి

**డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన**

**సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి పాఠశాలల్లో అవగాహన**

**ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగిన నారిశక్తి కార్యక్రమం**

**నిర్మల్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో నారిశక్తి కార్యక్రమంలో భాగంగా మరింత ప్రభావవంతంగా కొనసాగింది. ఇందులో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. ముధోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్ 100 కు వచ్చిన ఒక ఫిర్యాదు మేరకు, ఫిర్యాదుదారు తన భర్త మద్యం మత్తులో ఉండి ఆమెకు ఇబ్బందులు కలిగిస్తూ గొడవ చేస్తున్నాడని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే నారిశక్తి బృందం సంఘటనా స్థలానికి చేరుకొని, ఇద్దరికీ కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం జరిగింది. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు,గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ నారి శక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలపై రెవెన్యూ మరియు పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు.

**మావల ఫిబ్రవరి 04 (ప్రజ్యాజ్యోతి ) :** ఆదిలాబాద్ జిల్లా లో జరుగుతున్నటువంటి మునిసిపల్ సాధారణ ఎలకషన్స్ లో భాగంగా ప్రత్యేకమైన నిఘా విభాగన్ని ఏర్పాటు చేసి జిల్లాలోకి ప్రవేశస్తున్నటువంటి ప్రతి ఒక్క వాహనాన్ని వదలకుండా ఎలక్షన్ కమిషన్ ఇచ్చినా ఉత్తర్వుల మేరకు అటు పోలీస్ రెవిన్యూ శాఖ సిబ్బంది కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది, ఈ మున్సిపల్ ఎలక్షన్స్ అటు అధికారులకు ఇటు రాజకీయ నాయకులకు ఒక పెద్ద సవాలుగా మారిందని, ఇరవై నాలుగు గంటల పాటు అధికారులు వాహనల తనిఖీల పై ఎలక్షన్స్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి అన్ని రకాల వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్ బాబూసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కెసిఆర్ ప్రభుత్వం హాయంలో నే ఆలయాలు అభివృద్ధి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** కెసిఆర్ ప్రభుత్వం హాయంలో నే ఆలయాలు అభివృద్ధి చెం దాయని, ప్రస్తుతం పాలకులు దేవాలయాలను ఏమాత్రం ప ట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగు రామన్న అ న్నారు. బిజెపి, కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు ప్రభుత్వ నిధులను ఆ లయాలకు ఎందుకు కేటాయిం చలేకపోతున్నారని మాజీ మం త్రి జోగు రామన్న ప్రశ్నించారు. మొదటి సారి ప్రభుత్వ నిధుల తో ప్రతి వార్డులో ఆలయాల ని ర్మాణాలను గత బి ఆర్ఎస్ ప్ర భుత్వం చేపట్టిందన్నారు. ఆది లాబాద్ పట్టణంలోని వార్డ నెం బర్ 24 అభ్యర్థి అశోక్ స్వామి ని బలపరుస్తూ భాగ్యనగర్, తాటి గూడా. నేరటివాడ, రైల్వే కోటర్స్ కు చెందిన బిజెపి పార్టీ కి చెందిన పలువురు కార్యకర్త లు, కాలనీవాసులు మంగళ వారం బి ఆర్ ఎస్ పార్టీలో చే రారు. బి ఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ని రంతరం ప్రజాసేవలో ఉండే నా యకుడు అశోక్ స్వామి అని, ఇలాంటి వ్యక్తిని గెలిపించుకో వాలని సూచించారు. గత పది ఏళ్ల కాలంలో బిఆర్ఎస్



ప్రభు త్వం ఆదిలాబాద్ అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరు చేసిం దని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను సై తం పూర్తి చేయలేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆది లాబాద్ అభివృద్ధి బి ఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మ రోసారి బిఆర్ఎస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించి ఆదిలాబాద్ అభివృద్ధికి పాటు పడాలన్నా రు. ఎన్నికలు వస్తేనే ఆల యా ల ముందు ఇసుక, కంకర పోసే బిజెపి నాయకులు మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ స్వా మి, జయలలిత, నందబాయ్, కొర్రి రవి, కొండి పద్మ,రూపేష్, తోఫిక్ తదితరులు పాల్గొన్నా రు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృత ప్రచారం



**నిర్మల్, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు అభ్యర్థి అంబాజీ రాతోడ్ గెలుపే లక్షంగా నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీహరి రావ్ ప్రచార సరళిని, ఓటర్ల స్పందన, తీరుతేన్నులను అడిగి తెలుసుకున్నారు. .ప్రజా సహకారంతో, ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి అంబాజీ ని కుచాడి శ్రీహరి రావ్ అభినందించారు. ప్రతి ఓటరును కలిసి ఓటును అభ్యర్థించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ ఎర్రవోతు రాజేందర్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ నాయకులు కొట్టె శేఖర్, బురాజ్, పుదరి శివ, ఆకుల హరీష్ తదితరులు ఉన్నారు.

# చేతి పంపులను మరమ్మత్తు చేయించిన బాబాపూర్ సర్పంచ్

**ఉట్నూర్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి ):ష** అదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాజులగూడ (బా) రాజులగూడ (దీ) రెండు గ్రామాలలో చేతి పంపులు పాడవడంతో విషయం తెలుసుకొని బాబాపూర్ సర్పంచ్ గంగాదేవి- ప్రభాకర్ రెండుచేతి పంపులు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో నీటి సమస్య లేకుండా, ప్రజలు ఇబ్బంది పడకూడదరని, మా గ్రామ పంచాయతీ పరిధిలో ఏ సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే వేడమ బజ్జు సహకారంతో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకళ -జంగు గ్రామస్థులు పాల్గొన్నారు.



# బాసర పోలీసు అధికారులను సన్మానించిన విడిసి

**బాసర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ సీఐ కిరణ్, ఎస్సై నవనీత్ రెడ్డి పోలీసు అధికారులను స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నూకం లింగారావు,సభ్యులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూకం లింగారావు మాట్లాడుతూ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఇటీవల జరిగిన వసంత పంచమి ఉత్సవాలు విజయవంతం కావడం అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు అధికారులు దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడంతో వారిని సన్మానించినట్లు ఆయన తెలిపారు.

# అవగాహనతోనే మార్పు సాధ్యం





**ప్రమాదానికి గురైన కారును ప్ర జలకు కనిపించే విధంగా ఏ ర్పాటు**

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**"అరైవ్ అలైవ్" లో భాగంగా ప్ర మాదాల నివారణకు జిల్లా పో లీసుల కృషి**

**"వేగం కన్నా ప్రాణం మిన్న"**

**ప్రాణం విలువ తెలిపేందుకే ప్ర మాదానికి గురైన కారును ఏ ర్పాటు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహనతోనే మార్పు సా ధ్యమని, ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు."అరైవ్ అలైవ్" లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ నూతనంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు ప్రమాదంలో అతివేగంతో ప్రమాదానికి గురైన కారును వా హనదారులకు కనిపించే విధం గా "కుప్టి ఘాట్" రోడ్ లో ఏ ర్పాటుచేసి బుదవారం దానిని ప్రారంభించారు. ఈ సంవత్స రం ప్రమాదాలను తగ్గించి ప్రా ణం విలువ తెలిపాలని ప్రజల కు అవగాహనతోనే సాధ్యమ వుతుందని వివిధ రకాలైన ప్రజాహిత కార్యక్రమాలతో ప్ర జలకు చేరుకోవడం జరుగు తుందని, అందులో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వేగం వల్ల ప్రాణం పోతుందనే విషయాన్ని తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వె ళ్తున్నట్టు తెలిపారు. ప్రజలు వీ టిని దృష్టిలో ఉంచుకొని వేగా న్ని తగ్గించి, వాహన నియమ నిబంధనలు పాటించాలని సూ చించారు. ముఖ్యంగా రాష్ డ్రై వింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ లాంటివి చేయకుండా ఉండా లని తెలిపారు. మద్యం మత్తు లో వాహనాలను నడపడం వ ల్ల ప్రమాదాలకు గురయ్యే అవ కాశాలు ఉంటాయని గుర్తు చే శారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రా ణ నష్టానికి కారణమవుతుంద నే విషయాన్ని గుర్తు ఉంచుకో వాలని, ప్రతి వాహనదారుడు గమనిస్తూ వాహనాన్ని నడపా లని తెలిపారు. ఇలాంటి వాటి ని చూసి నేర్చుకొని ప్రమాదాల కు గురికాకుండా ఉండాలని తె లిపారు. ఈ కారును జిల్లా పో లీసులు, కేఎన్ఆర్ హైవే సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చే శారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ ఆర్ సంస్థ సిబ్బంది ఇచ్చోడ సీ ఐ బండారి రాజు, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను ఛే దించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**నేరడిగొండ మండలం లక్కం పూర్ గ్రామం ఆశ్రమ పాఠశాల లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం**

**హెల్మెట్ లేకుండా ప్రయాణం, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఫో న్ తో డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రై వింగ్, అతివేగంతో డ్రైవింగ్ చే యకుండా తల్లిదండ్రులను బం ధు మిత్రులను ప్రోత్సహించా లని సూచన**

**ఎలాంటి అత్యవసర పరిస్థితి లోనైనా పోలీస్ అక్క షీ టీం ద్వారా సహాయం పొం దవచ్చు అని హామీ**

**విద్యార్థి దశ నుండి రోడ్డు ప్ర మాదాలపై అవగాహన కలిగి ఉండాలి, రోడ్డు భద్రత నియ మాలు పాటించాలి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ పిలుపునిచ్చారు. "అరైవ్ అలైవ్" లో భాగంగా వి ద్యార్థినీ విద్యార్థుల ద్వారా త ల్లిదండ్రులను రోడ్డు భద్రతా ని యమాలు పాటించేలా ప్రోత్స హించేందుకు బుదవారం నేరడి గొండ మండలం లక్కంపూర్ గ్రామం లో గల ఆశ్రమ పాఠశా ల విద్యార్థులకు జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ అవ గాహన కల్పించారు. మొదట గా పాఠశాల విద్యార్థినిలు జి ల్లా ఎస్పీ కి ఘన స్వాగతం ప లికి, సాదరంగా ఆహ్వానించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా వి ద్యార్థులు ప్రతి ఒక్కరూ తల్లి దండ్రులు హెల్మెట్ లేకుండా ప్ర యాణం, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఫోన్ తో డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగం తో డ్రైవింగ్ చేయకుండా వారి కి తెలియజేసే విధంగా అవగా హన కల్పించాలని సూచించా రు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యా లను ఏర్పాటు చేసుకొని వాటి ని సాధించే దిశగా కృషి చేయా లని, తల్లిదండ్రులు గర్వపడే లా ఎదగాలని తెలిపారు. వి ద్యార్థినిలకు ఎల్లవేళలా ఆది లాబాద్ షీ టీం బృందం అం దుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని వే ధింపులకు గురైన పాఠశాలలో కళాశాలలో రోడ్డుపై ఇంటి వద్ద ఎలాంటి ప్రదేశంలోనైనా సమ స్యలకు గురైతే వెంటనే ఆదిలాబాద్ షీ టీం 8712659953 ద్వారా సంప్రదించాలని తెలి పారు. రోడ్డు భద్రతా నియమా లను ప్రతి ఒక్కరూ నేర్చుకొని వారి కుటుంబ సభ్యులు పా టించే విధంగా ప్రోత్సహించాల ని తెలిపారు. జిల్లా పోలీసు శా ఖ తరపున జరుపుతున్న ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహాయ సహ కారాలు అందించాలని పిలు పునిచ్చారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే జిల్లా పోలీసులు శాఖ లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ బండారి రాజు, నేరేడికొండ ఎ స్సై ఇమ్రాన్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయు లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.





# గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ద్వారా పేదలకు అండగా ఉంటాం

**ఖానాపూర్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి ) :** గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ కొత్త కార్యవర్గాన్ని దుబాయ్ దేశంలో బుధవారం ఎన్నికున్నారు. ఈ సంఘం అధ్యక్షులుగా తోకల శంకర్, ఉపాధ్యక్షులుగా బింగి రాజు, ప్రధాన కార్యదర్శిగా పెళ్ళికొండ గంగానరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 18 జిల్లాలకు చెందిన 413 మందికి సభ్యత్వం పేదలకు ఉందని, వీరు దుబాయ్ దేశంలో వివిధ పనులు చేస్తూ, సంఘం అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఐక్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కోసం కూడా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. పేదలైన గంగపుత్రులకు ఆర్థికంగా అండగా ఉంటూ సహాయ చేయటం జరుగుతుందని, అలాగే పేద కుటుంబాలకు వివాహం కోసం డబ్బులు ఇవ్వటం, వారి సంక్షేమానికి కృషి చేస్తూ, భవిష్యత్లో గంగపుత్రులకు అండగా ఉంటామని, ఇలాంటి కార్యక్రమాలు కొన్ని సంవత్సరాల నుండి చేయటం జరుగుతుందని చెప్పారు.

# ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలో ఊపందుకున్న ప్రచార పోరు

**స్వయంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గోడ ప్రతులు అంటిస్తు వాడల్లో ఇల్లుఇల్లు తిరుగుతూ ప్రచారం**

**అభివృద్ధి చూసి ఓటు ఇవ్వాలని అభ్యర్థన**

**ఖానాపూర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ పోరు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ప్రచారం ఊపందుకుంది స్వయంగా స్థానిక శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ తమ పార్టీ అభ్యర్థుల గోడ ప్రతులను అంటించి మరి ఓటర్ల ఇండ్లు తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్నారు రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో అభివృద్ధి చేశామని రానున్న మూడేళ్లలో మరింత అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థలు బలోపేతం కావాలని తమ పార్టీ అభ్యర్థులకు హస్తం గుర్తుకు ఓటు ఇచ్చి గెలిపించి అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని 5 వార్డ్ ఇంద్రనగర్లో అభ్యర్థి నేత పవిత్ర శ్యామ్ కు ఓటు ఇవ్వాలని ప్రచారం చేశారు అనంతరం రెండో వార్డు శివాజీ నగర్ లో ద్యావతి రాజేశ్వర్ మూడో వార్డు అంబెద్కర్ నగర్ జన్నారం విజయలక్ష్మిశంకర్ ఆరో వార్డు బర్కత్పుర మొగల్పురాలో అఫ్రీన్కానం అమనుల్ల ఖాన్ వాడల్లో తిరిగారు మొదట ఆ వాడలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలని ప్రత్యేకంగా కలిసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని భవిష్యత్తులో పనితీరును బట్టి ప్రాధాన్యత పార్టీతో పాటు ఇతర సంస్థల్లో కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జి పటేల్ అన్నారు ప్రతిపక్షాల తప్పుడు మాటలు విని అభివృద్ధిని జారవిడుచుకో రాదని స్థానిక సంస్థలు బలోపేతంగా ఉంటేనే మరింత అభివృద్ధి ఎక్కువ అవుతుందని పలువాడల్లో ప్రజలకు తెలిపారు



# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ అభిలాష ం.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 4, ( ప్రజాజ్యోతి ):** నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. నీటిపారుదల వివరాల గణాంక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటిపారుదల వివరాల సర్వేపై తహసిల్దార్ లు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న



భూభారతి దరఖాస్తులు త్వరిత గతిన పూర్తి చేస్తూ ఉండాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ దరఖాస్తులతో పాటు ఇతర పౌర సేవల గుర్తింపు పత్రాలు వెంట వెంటనే జారీ చేస్తూ ఉండాలని తెలిపారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, హౌసింగ్, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల నెంబర్లు తప్పుగా ఉంటే చర్యలు

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** వాహనాల నెంబరు ప్లేట్ల పై అంకెలను, అక్షరాలను మార్చి నా, తగ్గించినా, దిద్దినా, తప్పు డు నెంబర్లు వేయించుకున్నా సదరువాహనాలను స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవ హరిస్తామని ఆదిలాబాద్ డీ ఎ స్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరిం చారు. ఇలా చేయటం చట్ట రీ త్యా నేరమన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుద ల చేస్తూ ఆటో నెంబరు ప్లేటుపై ఉన్న ఒక అక్షరాన్ని చెరిపేసి ఆ టోను నడుపుతున్న ఇద్దరి పై మంగళవారం టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసినట్లు ఆయన పేర్కొ న్నారు. మామా అల్లుళ్లు అయి న సుందరయ్యనగర్ కు చెంది న మొహ్మద్ హాఫీజ్, అజహర్ బేగ్ లు ఏపీ 01 టీఏ 1561 నెంబరు గల ఆటోను కొనుగో లు చేసి నెంబరు ప్లేటుపై ఉన్న 'ఏ' అనే అక్షరాన్ని తొలగించి ఆటోను నడుపుతుండగా తన ఖీ ల్లో గుర్తించి స్వాధీనం చేసు కున్నామన్నారు. ఒక అక్షరం తొలగించిన మామా అల్లుళ్లపై కేసులు నమోదు చే శామన్నా రు. వాహనంపై నెంబరు ప్లేటు లేకుండా నడిపినా, హెల్మెట్ ధరించకుండా వాహనం నడి పినా కేసులు నమోదవుతాయ న్నారు. నెంబరు ప్లేటు పై ఇతర పేర్లు, డ్రాయింగ్ సైతం ఉండ కుండా నిర్దేశిత నెంబరు ప్లేటు ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్ పెక్టర్ కే నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** ఆటల్లో గెలుపోటములు సహ జమని, ఓడిన వారు ఎలాంటి నిరుత్సాహం చెందకుండా రేప టి గెలుపు కోసం కృషి చేయా లని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. బుధ వారం ఉదయం ఆదిలా బాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ వన వాసి కళ్యాణ పరిషత్ ద్వారా నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్, ఆర్చరీ పో టీ లలోని ఫైనల్ క్రీడలను ప్రా రంభించారు. క్రీడల్లో గెలుపోట ములు సహజమని, ప్రతి ఒక్క రికీ అభినందనలు తెలియ జే శారు. ఓడిన వారు వచ్చే సం వత్సరం మరింత కష్టపడి గెల వడానికి కృషి చేయాలని తెలి పారు. ఆరు జిల్లాల నుండి వ చ్చిన క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీ రు మీ సమాజానికి ఆదర్శప్రా యంగా నిలుస్తూ భవిష్యత్తు లో ఉన్నత లక్ష్యాలను ఏర్పరు చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్ర పంచం పరిగెడుతున్న వేగంతో అభివృద్ధిని సాధించే దిశగా ప్ర తి ఒక్కరికి అవగాహన కల్పిం చాలని సూచించారు. ఉన్నత చదువులను అభ్య సించాలని, ఉన్నత లక్ష్యాలను ఛేదించే ది శగా కృషి చేయాలని తెలిపా రు. వాలీబాల్, అర్చరీలో చివ రి పోటీలను జిల్లా ఎస్పీ స్వ యంగా ఆడి క్రీడాకారులను ఉ త్తేజపరిచి ప్రారంభించారు.

# సీఎం కప్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 4 ,( ప్రజాజ్యోతి ):** సీఎం కప్ స్థాయి క్రీడా పోటీలు నిర్మల్ రూరల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో ఉన్న వాసవి వరల్డ్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, పోటీ తత్వం పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపల్లి సర్పంచ్ భీమ్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, డీఈవో భోజన్న, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రూరల్ ఎమ్మార్వో ప్రభాకర్, అధికారులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ లో బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ప్రచారం



**ఖానాపూర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలోని 4 వార్డ్ శ్రీరామ్ నగర్ లో తోట గాడ్పు సుమిత్ రాముకు7 వార్డులో గౌరీకర్ రాజు అభ్యర్థులకు ఖానాపూర్ అసెంబ్లీ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ బుధవారం ప్రచారం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసి గద్దెనెక్కిందని రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని రెండు వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ ఓటర్లను వేడుకున్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాథోడ్ రాము నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కరం శ్రీనివాస్ బండారి కిషోర్ తోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# రాయి గూడ ఆశ్రమ పాఠశాల లో ఆధార్ ఇంటిగ్రేటెడ్ క్యాంపు ప్రారంబించిన సర్పంచ్

**సిరికొండ, ఫిబ్రవరి 4, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని రా యిగూడ ప్రభుత్వ అశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవా రం ఆధార్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రా వు పాల్గొని ఆ పాఠశాల ప్రధా నోపాధ్యాయులు అత్రంభాస్క ర్ తో కలసి ప్రారంభించారు. అ నంతరం కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ నిఖి త, వార్డెన్ విజయ్ ప్రకాష్, పి ఈ టి గణేష్, టీచర్ గజనంద్, ఉప సర్పంచ్ జుగ్నక్ లక్ష్మణ్, విజయ్, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నా రు.

